సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 20, అక్టోబర్ 2024 పేజీలు - 8

# జర్నలిస్టు పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో జర్నలిస్టు నిట్ట సుదర్శన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. శనివారం ఆలేరు లోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, ఎంఆర్‌వో తిరుపతి రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో కాపు కాసి,విచక్షణ రహితంగా కొట్టారని,

# నిధులు ఉన్న అభివృద్ధికి నోచుకోలేని ఆలేరు

## ఆలేరు మున్సిపల్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

### మాజీ ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు మున్సిపల్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని మాజీ ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆలేరులోని గెస్ట్ హౌస్ లో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హయాంలో మాజీ మంత్రివర్యులు కేటీఆర్ తోని పోరాటం చేసి ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం స్పెషల్ ఫండ్స్ కింద టీ యు ఎఫ్ ఐ డి ద్వారా 15 కోట్లు కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ 15 కోట్లలో మూడు కోట్లు మున్సిపల్ భవన నిర్మాణానికి, పాల కేంద్రం నుండి దుర్గమ్మ గుడి వరకు సిసి రోడ్ నిర్మాణానికి మూడు కోట్లు, పట్టణ కేంద్రంలో డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం 9 కోట్లు, మొత్తం 15 కోట్లు విడుదల చేయడం జరిగిందని ఆమె తెలిపారు. మోయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శంకుస్థాపన చేసిన మున్సిపల్ భవనాన్ని నిర్మాణం చేయలేక ఆపివేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆలేరుకు నిధులు తీసుకొచ్చిన నిర్మాణాన్ని ఎందుకు ఆపారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు.

# మూసి ప్రక్షాళనను అడ్డు కుంటే సహించేది లేదు అని హెచ్చరించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి నియోజక వర్గ ప్రజల అబివృద్ధి కోసం ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న సహోపేతమైన నిర్ణయం 'మూసి ప్రక్షాళన' కార్యక్రమమును ప్రతి పక్షాలు అడ్డుకుంటే కాంగ్రేస్ పార్టీ మరియు భువనగిరి నియోజక వర్గ ప్రజలు చూస్తు ఊరుకోరని హెచ్చరించారు. ప్రజలే క్షేత్రస్థాయిలో తగిన బుద్ధి చెప్తుతారని అన్నారు. భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాయలంలో పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో పాల్గోని మాటలాడుతు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో అబివృద్ధి చేయకుండ ప్రజలను మోసం చేసి నేడు కాంగ్రేస్ ప్రభుత్వం మూసిని అన్ని విధాలుగా అబివృద్ధి చేస్తుంటే ప్రతి పక్షాలు రాద్దాంతం చేస్తునప్నాయని తెల్పారు. గత 10 సంవత్సరాలలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసినది ఏమి లేదని,కాని గత 10 నెలలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు అనుక సంక్షేమ మరియు అబివృద్ధి పథకాలను తీసుకు వచ్చినదని తెల్పారు. మూసి అబివృద్ధి కొరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కాంగ్రేస్ ఎమ్మెల్యేలందరం కలసి అబివృద్ధి విషయంలో ముందుకు సాగుతున్నామని తెల్పారు. అందులో భాగంగా భువనగిరి మండలంలో చెపటుతున్న పలు కాలువల పనుల కోసం సుమారుగా రూ॥500కోట్లు నిధులను కాంగ్రేస్ ప్రభుత్వం విడుదల చేసినదని తెల్పారు. అందుకు పలువురు మంత్రులు సహకరించినారని తెల్పారు. గత వైయస్ఆర్ ప్రభుత్వంలో చేసిన పనులే నేటికి అలానే ఉన్నాయని,బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం శీలాఫలకాలకే పరిమితమైనారని తెల్పారు. తన పరిదిలోని రోడ్ల పనుల కోసం జాతీయ ఊపాది హామీ పథకం ద్వార 9 కోట్లు,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల ద్వార 10కోట్లు మంజూరు అయినాయని తెల్పారు. అదేవిదంగా భువనగిరి మండల పరిదిలోని మల్టిపర్‌పస్ స్టేడియం కోసం ముత్తిరెడ్డి గూడెం పరిదిలో నిర్మాణాలకై 30కోట్లు నిధులు మంజూరు అయినట్టు తెల్పారు. నియోజక వర్గ పరిదిలోని పేదలకు ఇచ్చే డబుల్‌బెడ్ రూం ఇండ్లు నేటికి పూర్తి కాలేదని,త్వరలోనే పూర్తి చేసి పేదలకు ఇస్తామని తెల్పారు. గ్రామాలలోని రోడ్డు మరమత్తు కోసం ఒక కోటి యాబైలక్షలు మంజూరు అయినాయని తెల్పారు. ఆమ్మ ఆదర్శ పాఠశాలల కింద 7.84 కోట్లు మంజూరు అయినాయని,వాటితో పాఠశాలలోని మౌళిక వసతులను పూర్తి చేస్తామని తెల్పారు. ప్రతి వ్యక్తికి 100లీటర్ల మంచినీటి కోసం అమృత్ పథకం ద్వార 25 కోట్లు మంజూరు అయినాయని తెల్పారు. 10 నెలల కాలంలో 10వేల ఉపాద్యాయ పోస్టులను భర్తి చేసినట్టు తెల్పారు. ఇచ్చిన హామీలను అంచలెంచలుగా పూర్తి చేసి భువనగిరి నియోజక వర్గంను అబివృద్ధి పథంలో ముందు వరసలో ఉంచుతామని తెల్పారు. ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్,కేర వెంకటేశ్,చుక్క స్వామి,ఎలిమినేటి కృష్ణారెడ్డి,ఆవెస్ చిస్తీ తదితరులు పాల్గోన్నారు.

# చింతలపాలెం మండల కేంద్రాన్ని చుట్టేస్తున్న డయేరియా

## - కేసులు పరిశీలించిన జిల్లా వైద్య అధికారులు ఎందుకు బెడ్స్ ఏర్పాటు చేయలేదు?

## ప్రత్యేక వైద్య అధికారులను ఎందుకు కేటాయించలేదు ?

## - మండల కేంద్రానికి హెల్త్ సూపర్వైజర్లు,మండల వైద్యాధికారులు లేరా?





చింతలపాలెం, మేజర్‌న్యూస్ : గత 15 రోజులుగా చింతలపాలెం గ్రామంలో డయేరియా కేసులు అధికమవడంతో ప్రైవేట్ హాస్పిటల్‌కి వేల ఖర్చు పెట్టి వెళ్లే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. జిల్లా వైద్య అధికారుల నుంచి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న కేవలం టాబ్లెట్స్ ఇచ్చి వదిలేస్తున్నారని 15 రోజుల నుంచి చింతలపాలెంలో రోజురోజుకి డయేరియా కసులు పెరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు బెడ్స్ ఏర్పాటు చేసి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయలేదని కేవలం టాబ్లెట్స్ ఇచ్చి పంపిస్తున్నారని గ్రామపంచాయతీలో అధికారులు ఒక రూమ్

మిగతా 2లో

# సోలిపురం గ్రామ అభివృద్దే తన లక్ష్యం

## - నకిరికంటి మురళీకృష్ణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : సోలిపురం గ్రామ అభివృద్దే తన లక్ష్యం అని ఆ గ్రామానికి చెందిన యువకుడు నకిరికంటి మురళీకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని సోలిపురం గ్రామంలో తన సొంత ఖర్చులతో రోడ్లకు ఇరువైపులా కమ్ముకు పోయిన కంప చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. అదేవిధంగా సోలిపురం గ్రామం నుండి శీర్దేపెల్లి గ్రామానికి వెళ్ళు రోడ్డు మార్గం పూర్తిగా కంపచెట్లతో మూసుకుపోయి రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని ఆ రోడ్డు వైపు వెళ్ళు రైతులు, గ్రామ ప్రజలు తెలుపడంతో తక్షణమే జెసిబి సహాయంతో సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురుచూడకుండ తన సొంత గ్రామాభివృద్ధికి యువకుడు ముందుకు రావడంతో గ్రామస్తులు ఆనందానికి అవధులు లేకుండా పోవడం గమనార్హం.

సూర్య

20-10-2024 ఆదివారం

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ ఎన్‌రోల్‌మెంట్



పిఆర్‌టియు టిఎస్‌పాలకవీడు మండల శాఖ అధ్యక్షులు కొండ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు ఆధ్వర్యంలో శనివారం రోజున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం జిల్లా పరిషత్ హైస్కూల్ పాలక వీడు పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టియస్ పాలక వీడు మండల శాఖ అధ్యక్షులు బాలకృష్ణ గారు మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకుని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఉపాధ్యాయ సమస్యలపై పూర్తి అవగాహన ఉండి సమస్యలను సాధించే దిశగా నిరంతరం శ్రమించే పిఆర్ టియు టీయస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ యూసుఫ్, జిల్లా ఉపాధ్యక్షులు బాబు మండల అసోసియేట్ అధ్యక్షులు రాతికింది అంజయ్య, మండల మహిళా ఉపాధ్యక్షులు స్వప్న, ప్రగడ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్‌లో ఉన్న

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించకపోతే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారనీ అవేదన వ్యక్తం చేశారు. ఫీజు బకాయిలను చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు, కళాశాలలను నిరవధికంగా బంద్ చేస్తామనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. దీని వల్ల విద్యార్థుల భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వంతో శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్ ను ఇవ్వకపోవడంతో పై చదువులు చదవలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు.

# చింతలపాలెం మండల కేంద్రాన్ని చుట్టేస్తున్న డయేరియా

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటికీ ఆ రూమ్లో ఎటువంటి బెడ్స్ ఏర్పాటు చేయాలని కనీసం సెలైన్ పెట్టే పరిస్థితి కూడా లేదని ఇంజక్షన్ చేసే వైద్య అధికారులు రావడం లేదని కేవలం ఏఎన్ఎంలు ఆశ వర్కర్ తో తూతూ మంత్రంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారని,ఇప్పటికే చింతలపాలెం గ్రామానికి డిఎంహెచ్ఓ ఒకసారి డిప్యూటీ డిఎంహెచ్వో రెండుసార్లు సందర్శించిన,రోజు రోజుకి కేసులు పెరుగుతున్నాయి తప్ప తగ్గటం లేదని చింతలపాలెం మండల కేంద్రానికి కేటాయించిన వైద్య అధికారిని చింతలపాలెం అందుబాటులో ఎందుకు ఉంచట్లేదని,ఇప్పటివరకు వాటర్ శాంపిల్స్ తీసుకపోవటం అవి నెగిటివ్ రావటం మరి డయేరియా కేసులు ఎందుకు పెరుగుతున్నాయో తెలవకపోవడం మళ్ళీ డయేరియా కేసులు మాత్రం ఒక బజారు నుంచి ఇంకొక బజారు వ్యాప్తి చెందుతు చింతలపాలెంని గజ గజ వణికిస్తున్నాయి.నిన్నటికి నిన్న మైబు అనే వ్యక్తి కోదాడ ప్రైవేట్ హాస్పిటల్లో చేరటం చూస్తుంటే ఈ మెడికల్ క్యాంపులు నడుస్తున్నాయా లేదా ఫోటోలు కోసమే ఉన్నాయా అని అనిపిస్తుందని ఏ ఒక్కరు కూడా మెడికల్ క్యాంపు దగ్గర రాకపోవడానికి కారణం తెలుసుకోవాలని కనీసం బెడ్ ఏర్పాటు చేసే బాధ్యత తీసుకోవాలని ప్రతిరోజు మానిటరింగ్ చేయాలని చింతలపాలెం వైద్యాధికారి చింతలపాలెం లోనే ఉండేలా చూడాలని ప్రజలు నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిరంతరం శ్రమించి సాగు చేసిన పంట చేతికి అందే సమయంలో సకాలంలో వర్షం పడకపోవడం వల్ల పంట చేను వడలిపోయి పంట దిగుబడి రాకపోవడం చాలా బాధాకరం అన్నారు. రైతంగానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచించిన విధంగా రైతులు రాష్ట్ర వ్యాప్తంగా అధిక సాగు చేసిన రైతంగానికి వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పంట నిల్వ చేసుకునే సామర్థ్యం లేక పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు దళారుల చేతిలో చితికి పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం దళారీ వ్యవస్థను పూర్తిగా కట్టడి చేసి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతు పండించిన పంటను ఆత్మగౌరవంగా అమ్ముకునే విధానాన్ని ప్రభుత్వం తీసుకురావాలన్నారు.

# ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం



మునుగోడు, మేజర్‌న్యూస్ : అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మునుగోడును అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఫ్లెక్సీకి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు.గ్రామాలలోని మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు గతంలో 53 కోట్లు మంజూరు చేయడంతో పాటు ఇటీవల మరో 15 కోట్లు మంజూరు చేయడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అనునిత్యం మునుగోడు అభివృద్ధి కోసం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. ఎమ్మెల్యే పట్టుదల కృషి చూస్తుంటే ఐదేళ్ల కాలంలో మునుగోడు నియోజకవర్గం ఆదర్శంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,యాదవ సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల లింగ స్వామీ, బోల్లం వెంకన్న యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి, జక్కలి శ్రీనివాస్ యాదవ్, పందుల భాస్కర్, జిట్టగోనీ యాదయ్య, జిట్టగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

అతని పరిస్థితి విషమంగా ఉందన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని, దోషులు ఎంతటి వారైనా వెంటనే అరెస్టు చేసి, చట్ట ప్రకారం శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పి.మాధవ రెడ్డి,గుండు మధు, మహేందర్, ముల్లెక్కల రవి, కోరుటూరు ఉపేందర్, సిరిగిరి స్వామి, కూళ్ళ సిద్దులు, చింతకింది వెంకటేష్ తదితరులున్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దూపహాడ్ గ్రామ శివారులో ఎస్ఐ పేరిక రవీందర్ తన సిబ్బందితో పాటు వాహనాలు తనికి చేస్తుండగా చివ్వెంల మండలం రామకోటి తండాకు చెందిన ధరావత్ మల్సూర్(34) ఆటో లో మూడు క్వింటాల పీడిఎస్ బియ్యాన్ని నూకలు చేసి సూర్యాపేటలో అమ్మడా నికి అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొ ని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలి పారు. పట్టుకున్న వారిలో కానిస్టే బుల్ శ్రీకాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

# శ్రీ పలుగుల మైసమ్మ తల్లి దేవాలయంలో చోరీ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల శ్రీ పలుగుల మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయంలోనూ హుండీని పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎస్సై తక్యుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### – ఆర్డిఓ వేణుమాధవ్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ అన్నారు. మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ 17 శాతం ఉండే విధంగా ఆరబెట్టి శుభ్రపరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ ధారావతు లాలునాయక్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపిఎం అజయ్ నాయక్, ఏవో అనిల్ కుమార్, ఇంచార్జి సిసి ఆశ, ఆర్ఐ అజీజ్ ఉన్నిసా, మాజీ ఎంపీటీసీ కొండేటి పవన్, వివికె విజయ, సంగం అధ్యక్షురాలు నీరజ, ఇందిరమ్మ, సునీత, పంచాయితీ కార్యదర్శి లావణ్య, సందీప్ రాథోడ్, శ్రీనివాస్, లాలు, రైతులు, హామలీలు, తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ అంటే భయంకరమైన పదం కానవసరం లేదు

## నటి సోనాలి బింద్రే

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : బెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ మాసాన్ని పురస్కరించుకుని, జి.వి.కే హెల్త్ హబ్ ఆలోచింపజేసే మరియు స్ఫూర్తిదాయకమైన ప్యానెల్ చర్చను నిర్వహించింది. హెల్త్ హబ్★తో ఆంకాలజిస్ట్. రొమ్ము క్యాన్సర్ గురించి అవగాహన పెంచే లక్ష్యంతో ఈ ఈవెంట్, వ్యక్తిగత కథనాలు, వృత్తిపరమైన అంతర్దృష్టులు మరియు కీలకమైన ఆరోగ్య సమాచారాన్ని కలిసి ముందస్తుగా గుర్తించడం మరియు సకాలంలో స్క్రీనింగ్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పిందన్నారు. ప్రసిద్ధ నటి మరియు క్యాన్సర్ యోధురాలు సోనాలి బింద్రే తన వ్యక్తిగత ప్రయాణాన్ని పంచుకున్నారు, వ్యాధితో పాటు ఎదురయ్యే శారీరక మరియు మానసిక సవాళ్లపై స్వీయ అనుభవాలను తెలియజేశారు. ఆమె తన స్వంత పోరాటాన్ని తెలుపుతూ, అవును, శారీరక సవాళ్లు అపారమైనవి, కానీ ప్రజలు తరచుగా చూడని విషయం ఏమిటంటే క్యాన్సర్ మిమ్మల్ని మానసికంగా ఎలా ప్రభావితం చేస్తుందో. ఇది మీరు అనుమతించినట్లయితే మీ ఆత్మను నాశనం చేసే వ్యాధి. నాకు ఇది మానసికంగా నిలకడగా ఉండటం ముఖ్యం–నా చుట్టూ ప్రేమ, సానుకూలత మరియు పోరాడాలనే సంకల్పంతో నా కుటుంబం మరియు స్నేహితులు చాలా సహాయకారిగా ఉన్నారు, కానీ నా దినచర్యలో నేను బలాన్ని పొందాను – ధ్యానం, చిన్న విజయాలపై దృష్టి పెట్టడం మరియు గుర్తు చేయడం. నేను కేవలం క్యాన్సర్ రోగిని మాత్రమే కాకుండా పోరాడాలనే నా దృఢ నిశ్చయాన్ని బలపరచడంలో ఈ మనస్తత్వం చాలా కీలకమైనది మరియు ఈ ప్రయాణంలో వారి స్వంత మానసిక దృఢత్వం ను నిర్మించుకోవాలని అమే సూచించారు. ప్రారంభ క్యాన్సర్ను గుర్తించడం గురించి సోనాలి బింద్రే మాట్లాడుతూ, క్యాన్సర్ అంటే భయంకరమైన పదం కానవసరం లేదు. ఈ రోజుల్లో అందుబాటులో ఉన్న రకమైన సమాచారం క్యాన్సర్–పూర్వ స్థితిని గుర్తించడంలో సహాయపడుతుందనీ తెలిపారు. జి.వి.కే హెల్త్ హబ్లోని మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ స్నేహ సాగర్




మాట్లాడుతు ముందస్తుగా గుర్తించడం యొక్క ముఖ్యమైన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు . ప్రధానంగా జన్యుశాస్త్రం ఒక పాత్ర పోషిస్తుండగా, 5–10% రొమ్ము క్యాన్సర్ కేసులు వంశపారంపర్య కారకాలతో ముడిపడి ఉన్నాయనీ, చాలా కేసులు వేరే విధంగా జరుగుతాయన్నారు. ఒక వ్యక్తి రొమ్ము లేదా అండాశయానికి సంబంధించిన ముఖ్యమైన కుటుంబ చరిత్రను కలిగి ఉంటే, ఇది మంచిది. ఒక ఆంకాలజిస్ట్ని సంప్రదించి వ్యక్తిగత ప్రమాదాన్ని అంచనా వేయడానికి మరియు తదనుగుణంగా వంశపారంపర్యమైన రొమ్ము క్యాన్సర్లు చిన్నవయసులో సంభవించవచ్చు మరియు చెదురుమదురుగా వచ్చే క్యాన్సర్ల కంటే ఇది చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. కుటుంబంలో, రొమ్ము క్యాన్సర్లో 26.6% మంది మహిళలకు క్రమబద్ధమైన స్క్రీనింగ్ అవసరం మరియు 10.7% మరణాల రేటును ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం అన్నారు. కుటుంబ చరిత్ర ఉన్నవారు సకాలంలో స్క్రీనింగ్ కోసం వారి వైద్యులను సంప్రదించాలి – ఇది వ్యాధిని ముందుగానే పట్టుకుంటుందనీ, ఇది మరింత చికిత్స ఎంపికలు మరియు మెరుగైన రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. ప్రచారం గురించి మరియు మహిళల ఆరోగ్యంపై అవగాహన యొక్క తక్షణ అవసరం ఉందని న్యాయవాది పింకీ రెడ్డి అన్నారు .

## మానవ అక్రమ రవాణా పై వాక్ ఫర్ ఫ్రీడం అనే నిశ్శబ్ద నడక ద్వారా అవగాహన కల్పించిన పౌరులు



హైదరాబాద్, మేజర్న్యూస్ : ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో 300 మందికి పైగా పౌరులు భారతదేశం అంతటా 100+ స్థానాల్లో 30,000+ మందితో చేరారు. మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించేందుకు గ్లోబల్ వాక్ ఫర్ ఫ్రీడమ్ హైదరాబాద్ ఎడిషన్లో ఈ ఉదయం కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థల నుండి 300 మందికి పైగా పౌరులు పాల్గొన్నారు. ఈ నడకను గౌరవ అతిథి బృందాధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హ్యూమన్ ట్రాఫికింగ్ అనేది ప్రభుత్వ సమస్య మాత్రమే కాదు, ఇది మన ప్రతి ఒక్కరి సమస్య. మానవ అక్రమ రవాణా వంటి క్రూరమైన నేరాన్ని అరికట్టడానికి, ప్రతి ఒక్కరూ ఏకం కావడం మరియు ప్రభుత్వ సంస్థలతో కలిసి పనిచేయడం చాలా ముఖ్యం. సభలో ప్రసంగించిన ఇతర ప్రత్యేక అతిథులు. ఆంజనేయులు ఏసీపీ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, తెలంగాణ సునీతా గోపాల్దాస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ – హైదరాబాద్. లియోనార్డ్ మైరన్ – జనరల్ సెక్రటరీ, గ్రేటర్ హైదరాబాద్ వై ఎం సి ఎ 'వాక్ ఫర్ ఫ్రీడమ్' మానవ అక్రమ రవాణాను అంతం చేయడానికి 50+ దేశాలు మరియు 500+ స్థానాల్లో ప్రపంచవ్యాప్తంగా జరిగే సమన్వయ ప్రయత్నం. ఈ నడకలో పాల్గొన్నా పౌరులు ప్లకార్డులు చేతపట్టి, ప్రముఖ రహదారుల గుండా ఒకే–లైన్ నడుస్తూ, వీక్షించే ప్రజలకు మానవ అక్రమ రవాణా యొక్క వాస్తవికత గురించి తెలియజేస్తారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (2024) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 49.6 మిలియన్ల మంది ప్రజలు అవయవాల దోపిడీ, లైంగిక, శ్రమ, బలవంతపు వివాహాలు మరియు గృహ దాస్యంతో సహా వివిధ రకాల ఆధునిక బానిసత్వంలో చిక్కుకొని ఉన్నారు. అంటే ప్రపంచవ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒకరు బానిసలుగా ఉన్నారు. క్రైమ్ ఇన్ ఇండియా రిపోర్ట్, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (2023) ప్రకారం, 2022లో ఇక్కడ భారతదేశంలో ప్రతిరోజూ 7 మంది పిల్లలు అక్రమ రవాణాకు గురయ్యారు. 2022లో ప్రతిరోజూ 128 మంది పిల్లలు అదృశ్యమయ్యారు మరియు 2022లో నమోదైన మానవ అక్రమ రవాణా కేసులలో దాదాపు సగం శాతం బాధితులుగా పిల్లలే ఉన్నారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో 'లీవ్ నో చైల్డ్ బిహైండ్' అనే స్పష్టమైన ప్రపంచ, జాతీయ పిలుపుకు భారత దేశం లో జరిగిన నడకలు సంఘీభావంగా ఉన్నాయి.

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ను కల్సిన టి.ఎన్.జి.ఓ. ప్రముఖ నేతలు

సిటీబ్యూరో,మేజర్న్యూస్: టి.ఎన్.జి.ఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్హుస్సేనీల ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ను మర్యాద పూర్వకంగా కల్సి, ఆయనకు ఉద్యోగుల ధీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేకంగా వినతిపత్రం అందజేశారు. అందుకు రాష్ట్ర స్పీకర్ స్పందించి, అన్ని సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి గారికి తెలియజేస్తామని ఆయన తగిన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నేతు కస్తూరి వెంకట్, ముత్యాల సత్యనారాయణ గౌడ్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర



అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇవోట్ గోల్ఫ్ స్పోర్ట్స్ మేనేజ్మెంట్ భాగస్వామ్యంలో షాపూర్జీ పల్లోంజీ, స్టోన్క్రాఫ్ట్ గ్రూప్, ట్విస్టార్ గోల్ఫ్తో కలిసి భారతదేశపు మొదటి పి.జి.ఏ ఆఫ్ అమెరికా గోల్ఫ్ కోర్స్ల ప్రారంభం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇవోట్ గోల్ఫ్ స్పోర్ట్స్ మేనేజ్మెంట్ ప్రైవేట్ భారతదేశంలో ప్రతిష్టాత్మకమైన అమెరికా పి.జి. ఏ కోసం ప్రత్యేకమైన గోల్ఫ్ డెవలప్మెంట్ భాగస్వామి, భారతదేశపు మొట్టమొదటి పి.జి. ఏ ఆఫ్ అమెరికా–బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది. షాపూర్జీ పల్లోంజీ రియల్ ఎస్టేట్, స్టోన్క్రాఫ్ట్ గ్రూప్ మరియు ట్విస్టార్ గోల్ఫ్ భాగస్వామ్యంతో ఈ ఉత్తేజకరమైన సహకారం భారతదేశంలో గోల్ఫ్ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అత్యాధునిక గోల్ఫ్ కోర్సు ముంబై, నవీ ముంబై మరియు హైదరాబాద్లలో నెలకొల్పబడతాయి, దేశంలో గోల్ఫ్ నైపుణ్యానికి కొత్త బెంచ్మార్క్ను సెట్ చేస్తుంది. ఈ కోర్సులు ప్రొఫెషనల్ మరియు ఔత్సాహిక గోల్ఫర్లను లక్ష్యంగా చేసుకుని అత్యాధునిక సౌకర్యాలు మరియు సేవలను కలిగి ఉన్న ప్రపంచ స్థాయి అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో, ఐవోట్గో గోల్ఫ్ స్పోర్ట్స్ మేనేజ్మెంట్ సి.ఈ.వో అలోక్ తివారీ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, అమెరికా బ్రాండ్కు చెందిన ప్రతిష్టాత్మకమైన పి.జి. ఏ ని భారతదేశానికి తీసుకురావడం పట్ల మేము సంతోషిస్తున్నాము.

ఈ గోల్ఫ్ కోర్సు గోల్ఫింగ్ అనుభవాన్ని పెంచడమే కాకుండా దేశవ్యాప్తంగా క్రీడను ప్రోత్సహిస్తాయి. షాపూర్జీ పల్లోంజీ రియల్ ఎస్టేట్, స్టోన్క్రాఫ్ట్ గ్రూప్ మరియు ట్విస్టార్ గోల్ఫ్తో మా భాగస్వామ్యం ఈ ప్రాజెక్టు అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుందన్నారు..ఇవోట్ గోల్ఫ్ స్పోర్ట్స్ మేనేజ్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ డేవిడ్ బ్లమ్ జోడించారు, స్పోర్ట్స్ మరియు కమ్యూనిటీని మిళితం చేసే విలాసవంతమైన గోల్ఫింగ్ స్వర్గధామాన్ని సృష్టించడం మా దృష్టి. ముంబై, నవీ ముంబై మరియు హైదరాబాద్లోని కోర్సులు గోల్ఫ్ ప్రపంచంలో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణలకు మా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తాయనీ అన్నారు..

# 'ఎవర్రా వీరంతా..?!'

### రవీంద్రభారతిలో ఫేక్ రిపోర్టర్లు , ప్రైవేట్ ఫోటోగ్రాఫర్ల బెడద!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : రవీంద్రభారతిలో ఫేక్రిపోర్టర్స్, ఫోటోగ్రాఫర్ల ఆగడాలు తగ్గడం లేదు. ర వీంద్రభారతిలో జరిగే కల్చరల్ ఈవెంట్ ఆర్గనైజర్లకు నగరంలోని రిపోర్టర్ల వివరాలు తెలియకపోవడంతో ఫేక్రిపోర్టర్సు డబ్బుల వసూలుకు ఇదే అదనుగా పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో ప్రభుత్వం తరఫున నిర్వహించే మహనీయుల వర్ధంతులు,జయంతుల కార్యక్రమాలకు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మెన్లు, వివిధ డివిజన్ల నేతలు, రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వస్తుంటారు. దీనిని సాకుగా చేసుకుని గాంధీభవన్ లో వుండే ఫోటోగ్రాఫర్లు ఇక్కడ ఫోటోలు తీస్తూ గందరగోళం సృష్టిస్తున్నారనే ఆరోపణ బలంగా విన్పిస్తుంది. ఇక ప్రైవేట్ ఫోటోగ్రాఫర్లను ,నిలవరించే వారులేరు. ఆరోపణలు వచ్చిన 2లేదా 3రోజులు కన్పించకుండా మళ్ళీపరిస్థితి సద్దుమణిగిన వెంటనే మళ్ళీ ప్రైవేట్ ఫోటోగ్రాఫర్లు రవీంద్రభారతికి వస్తున్నారు. ఆర్గనైజర్లు ఇటీవల ఆన్లైన్ను ఆశ్రయిస్తున్నారు. తామే సొంతగా వీడియోలు , ఫోటోలు తీసుకుంటూ వాళ్ళ వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసుకుంటున్నారు.ఆన్లైన్ లింక్లు షేర్ చేసుకుంటున్నారు. సెల్ ఫోన్లల్లో పలు ఆప్షన్లు రావడంతో ఆర్గనైజర్సుకు రిపోర్టర్ల అవసరమే లేకుండా పోయింది కరోనా అనంతరం ఈధోరణి ఎక్కువగా కన్పిస్తుంది. ఇక . రెగ్యులర్ రిపోర్టర్సు,ఛానల్స్ రిపోర్టర్లు రవీంద్రభారతికి రావడం తగ్గించారు. దీంతో ఫేక్రిపోర్టర్స్ ,ప్రైవేట్ ఫోటోగ్రాఫర్ల బెడద ఎక్కువైంది. ఈ ఆగడాలకు అదుపు ఎన్నడని సాంస్కృతిక నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. 'ఎవర్రా వీరంతా..?! అని వాపోతున్నారు. సాక్షాత్ సీఎం రేవంత్రెడ్డి రవీంద్రభారతి వేదికపైనే నగరంలో 'అసలు కంటే కొసరు ' ఎక్కువైందని ఫేక్ రిపోర్టర్ల గురించి వాపోయారంటే పరిస్థితి ఎలా దారుణంగా వుందో వూహించ వచ్చు!

# సందడి చేసిన 'విశిష్ట' భరతనాట్యం !



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : ఎన్ఆర్ఐ నర్తకి విశిష్ట డింగరి(అమెరికా) భరతనాట్యం విశేషంగానూ..సందడిగానూ సాగింది. నృత్యోదయ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ అకాడమీ (ముంబాయి) ఆధ్వర్యంలో గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఫోటోప్రదర్శన జరిగింది. డా.జయశ్రీరాజగోపాలన్(ముంబాయి) శిష్యురాలు విశిష్ట. ఆధ్యాత్మికవేత్త త్రిదండి చినజీయర్స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ నృత్యాంజలిని లాంఛనంగా ప్రారంభించి విశిష్టకు శుభాశీసులు అందించారు .వైష్ణవి ఆనంద్,ఐశ్వర్య, ఆదిత్యరాజగోపాలన్,బి.అనంతరామన్ కృమార్ కృష్ణన్..లు పాల్గొన్నారు.నాట్యగురవు పద్మవిభూషణ్ డా.పద్మాసుబ్రహ్మణ్యం, కళారత్న అశోక్గుర్జాలే పాల్గొన్నారు. విశిష్ట డింగరీని ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సాబాది వాసుదేవ రెడ్డి తండ్రి సాబాధి వెంకట్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శనివారం వారి దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలను పంపించగా మండల కేంద్రానికి చెంది న ఆలయ కమిటీ చైర్మన్ సురుకంటి చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, యాస శంకర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన మంచినీటిని గ్రామాలకు సరఫరా చేయాలి

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కరుణాకర్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో మిషన్ భగీరథ త్రాగు నీటిని నాణ్యతతో కూడిన మంచినీటిని సరఫరా చేయాలని లేని యెడల మంచి రెడ్డి సహాయకుల పై ప్రభుత్వపరంగా చర్యలు ఉంటాయని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కరుణాకర్ హెచ్చరించారు. శనివారం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సహాయకులకు వాటర్ క్లోరినేషన్ పై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి కరుణాకర్ మాట్లాడుతూ,నీటి నాణ్యత ,క్లీనింగ్, క్లోరినేషన్ పై శిక్షణను ఇచ్చినట్టు తెలిపారు. గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న శిక్షణా శిబిరం నేటితో ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏఈఈ అనంతరెడ్డి, మిషన్ భగీరథ హెల్పర్స్ కనుక శ్రీనివాస్, కొండం నరసింహులు, సోన్నాయిల సత్తయ్య, చిలుక అంజయ్య, మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# తెలుగు భాష పై క్విజ్ పోటీలు

కోదాడ, మేజర్‌న్యూస్ : పాఠశాల స్థాయి విద్యార్థులకు తెలుగు భాషా వ్యాకరణము పరిజ్ఞానం పై ప్రత్యేకంగా క్విజ్ పోటీలు నిర్వహించడం వల్ల తెలుగు భాష పై పట్టు, భాషాభివృద్ధి సాధించడంతోపాటు, భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణతను సాధించడానికి ఉపయోగపడతాయని కోదాడ బాయ్స్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి.మార్కండేయులు అన్నారు. శనివారం పాఠశాలలో తెలుగు భాష వ్యాకరణం, పరిజ్ఞానము, గ్రంథాలు, కవులు రచనలు పై క్విజ్ పోటీ కార్యక్రమం నిర్వహించి విజేత లైన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీర బ్రహ్మాచారి, చిన్నప్ప, జానకిరామ్, బడుగుల సైదులు , రవి తదితరులు %జూ%పాల్గొన్నారు.

# ఎల్లప్ప కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఎల్లప్ప కుటుంబాన్ని పరామర్శించిన 8వ వార్డు కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్. యాదాద్రి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ ఫ్రెండ్స్ రాజీవ్ యూత్ అధ్యక్షులు ముఖ్యర్ల మల్లేష్ యాదవ్‌లి గారు 8వ వార్డుకు చెందిన శ్రీరామ్ నగర్ వాసి రిటైడ్ ఆర్టీసీ డ్రైవర్ పొడిచేసి ఎల్లప్ప చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యాదగిరిగుట్ట పట్టణ ఉపాధ్యక్షులు ముఖ్యర్ల వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బోడ అరుణ్ కుమార్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన బోడ అరుణ్ కుమార్ శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమితులయ్యారు.బోడ అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుంచే పార్టీ బలోపేతం కోసం పని చేస్తూ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా ప్రచార కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడ అరుణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, రాబోయే స్టానిక సంస్థ ల ఎన్నికల్లో మండల వ్యాప్తంగా గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.తన పై నమ్మకంతో నన్ను ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించినందుకు జిల్లా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ నాగరిగారి ప్రీతం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూక కిరణ్ యాదవ్, బోడ ప్రభాకర్‌లకు, శాలిగౌరారం మండల కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్లె దారి అధ్వానం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని వంగమర్తి నుంచి చిత్తలూరు కు వెళ్లే రహదారి అడుగడుగున గుంతలతో ప్రయాణం నరక ప్రాయంగా మారింది. వంగమర్తి 365 రోడ్డు నుంచి చిత్తలూరు వెళ్లే రహదారి ఇటీవల వర్షాలకు కోతకు గురై బీటీ లేచిపోయి గుంతలు పడ్డాయి.ద్విచక్ర వాహనాలు,ఆటోలు వెళ్లడానికి ఇబ్బందిగా మారింది. ప్రమాదాలు జరగకముందే రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# జమిలి ఎన్నికలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

## – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐలయ్య




నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : శనివారం నేరడుగొమ్ము మండలంలోని పందిరి గుండు తండలో జరిగిన సిపిఎం శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జమిలి ఎన్నికల నమూనాలు అమలు జరిపితే రాజ్యాంగం యొక్క రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం సమైక్య విధానాలు దెబ్బ తింటాయని ఆయన తెలియజేశారు.రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ 2014 లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఈ ఆలోచనలో ముందుకు పోవడమే కాక జమిలి ఎన్నికలనేవి ఇక ఏమాత్రం కాదని అవి దేశానికి అత్యంత ఆవశ్యకమైనవని 2020 లో ప్రకటించారు. వాస్తవంగా పార్లమెంటు ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి కుదించబడేందుకు దారితీస్తుందని తెలియజేశారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి శాసనసభ రద్దు చేయాల్సి వస్తే మిగిలిన కాలానికి మాత్రమే నిర్వహించబడుతుంది. రాజ్యాంగంలో ప్రజలు ఐదేళ్ల కాలానికి తమ ప్రతినిధుల్ని హక్కు పొందుపరచబడిందని పై కోవిదు సిఫారసుల వలన గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనతో సమైక్య విధానంపై దాడి మరింత కష్టంగా ఉన్నదని ఇది ఒక పగ తో కూడిన కేంద్రీకరణ నిర్ణయాలు చేసే అధికారం స్థానిక సంస్థలకు వికేంద్రకరించాలన్న ఉద్దేశానికి ఇది విరుద్ధమైనదని తెలిపారు. లోకసభ శాసనసభలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలంటే రాజ్యాంగంలోని అనేక అంశాలను సవరించాల్సిన అధికరణ 172 అధికరణ 356 రాజ్యాంగ యంత్ర వైపల్యము ఇదే కాక ప్రజా ప్రాథమిక చట్టం ఇతర నిబంధనలకు కూడా సవరణ చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాస్వామ్యం సమైక్య విధానాన్ని కోరుకునే పార్టీలన్నీ దీనిని వ్యతిరేకించవలసిన బాధ్యత ఉందని వారన్నారు.ఈ సందర్భంగా పాత్లవత్ రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య,మండల కార్యదర్శి నాగటి నాగరాజు, నాయకులు భీముడు, మాన్సింగ్, హస్నానాయక్,కుమార్,జానీ, ఆంజనేయులు, ముత్యాలు, వెంకటేశు, యాదయ్య, వెంకటమ్మ పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : అకాల వర్షాలతో పంట నష్టపోతున్న రైతాంగాన్ని యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారపల్లి శేఖరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అరిబండి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో వరి పంట పొట్ట పోసుకుంటుందని ఇలాంటి పరిస్థితుల్లో అకాల వర్షాల వల్ల పంట నేలకు ఒరిగిందని మండలంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, మండలంలోని గ్రామాల్లో పంటకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమ గుండ్ల నగేష్ , కందగట్ల అనంత ప్రకాష్ మండల కార్యదర్శి సిరికొండ శీను, నాయకులు మచ్చ సోమయ్య కట్ట మధుబాబు, అల్వాల శ్రీధర్, మామిడి సైదులు బుడిగ ధనుంజయ, బొప్పన రాణమ్మ, పాలకురి రాములమ్మ, పర్సనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.



# కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా




హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాత్స్ బొట్నీ ఉపాధ్యాయులను వెంటనే నియమించాలి కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ముఖ్య కార్య కర్తల సమావేశం అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సందర్శించి వారి సమస్యలు తెలుసుకోనీ వెంటనే పరిష్కరించాలని కళాశాలమందు ధర్నా చేయడం జరిగింది. అనంతరం నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగ దీష్, కోరే రమేష్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభమై సుమారు 5 నెలలు గడు స్తున్న విద్యార్థులకు మాథ్స్, బాట్నీ చెప్పడానికి ఉపాధ్యాయులు లేకపోవడం గమ నార్షం ఇంటర్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థులు కలిపి ఎంపీసీ, బైపీసీ చదువుతున్న విద్యార్థుల సంఖ్య 118 మంది ఉన్నారు. పేద మధ్య తరగతి చదువుకునే ప్రభుత్వ కళాశాలలో ఉపాధ్యాయల లోటు ఉంటే వాళ్ళు విద్యను ఎలా కొనసాగించాలి అని అన్నారు. వెంటనే మ్యాత్స్, మరియు బోటనీకి ఉపాధ్యాయులని నియమించాలని ఎస్ఎఫ్ఐ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్న విద్యార్థుల భవిష్యత్తు మాత్రం మారడం లేదు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది జూనియర్ కళాశాలలో కనీస మౌలిక వసతులు బాత్రూంలో, ప్రహరీ గోడ, లైట్స్, వాటర్, ఫ్యాన్స్, లేక విద్యార్థులు వసతులు పడుతున్నారు. తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో అనుముల మండల కార్యదర్శి ఆలేటి చెందు, హాలీయ టౌన్ అధ్యక్షులు వర్షిత్, వరప్రసాద్, గోపి పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టార్ కార్యాలయం రద్దు ఆలోచనను ఉపసంహరించుకోవాలి




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. శనివారం మోత్కూరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఇక్కడి నుంచి తరలించే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సబ్- రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం సబ్ రిజిస్టార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దాదాపుగా 45 ఏళ్ల నుంచి కొనసాగుతున్న సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఇక్కడ ఉండటం వల్ల మోత్కూరుతోపాటు, గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూరు( ఎం) మండలాల ప్రజలకు మంచి సౌకర్యంగా ఉందన్నారు. రిజిస్ట్రేషన్లు తక్కువగా అవుతున్నాయని సాకుతో ఇక్కడ ఉన్నా ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా మరో ప్రాంతానికి తరలించే కుట్ర జరుగుతుందన్నారు. మోత్కూరు సబ్- రిజిస్ట్రార్ కార్యాలయానికి ఆదాయం రావాలంటే మోత్కూరు కు 22 కి.మీ దూరంలో ఉన్న తిరుమలగిరి మండలాన్ని మోత్కూరు సబ్- రిజిస్ట్రార్ కార్యాలయానికి కలపాలని కోరారు. నాలుగున్నర దశాబ్దాలు గా కొనసాగుతున్న ఈ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని యధావిధిగా కొనసాగించాలని,లేని యెడల దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, రియల్ వ్యాపారుల సంఘం మండల అధ్యక్షుడు మహ్మద్ అలీ, నాయకులు, కారుపోతుల వెంకన్న , జంగ శ్రీనివాస్, మహ్మద్ సమీర్, బొడ్డుపల్లి సతీష్, నిమ్మల శ్రీనివాస్, ,అహ్మద్, మెంట నగేష్, కొణతం నరేందర్ రెడ్డి, తొగిటి కృష్ణ, సజ్జనం నాగేందర్, బయ్యని నవీన్, దామరోజు సోమలింగా చారి, బండారు వేణు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వెంటనే చేపట్టాలి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి ,ప్రసాదం విష్ణు అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభానికి పరిమితం చేశారని ,రైతాంగం సుమారు 60 నుంచి 70 శాతం వరకు పూర్తిగా వరి ధాన్యాన్ని తీసుకువచ్చి మార్కెట్ యార్డులో పోసినారని పోసిన ధాన్యానికే ఇప్పటికే మార్కెట్ యార్డులు పూర్తిగా ధాన్యంతో నిండిపోయాయని అన్నారు .ఇంకా 30 శాతం వరి ధాన్యం తీసుకువస్తే పోసేందుకు వీలు లేకుండా మార్కెట్ యార్డులు నిండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే అధికారులు స్పందించి మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యాన్నివెంటనే కొనుగోలును ప్రారంభించా లని వారు డిమాండ్ చేశారు. స్థలం లేక తెచ్చిన ధాన్యాన్ని మొత్తం తక్కువ రేటుకు రైస్ మిల్లర్లకు అమ్ముకొని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మార్కెట్ యార్డులో పోసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బం దులు జరగకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోతే రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలం కార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన రవీంద్ర

వలిగొండ, మేజర్‌న్యూస్ : వలిగొండ పట్టణానికి చెందిన గుంజ చిన్న నరసింహ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు ఐటిపాముల రవీంద్ర పరామర్శించి వారికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీను, రాచమల్ల తిరుపతయ్య, గొలుసుల దుర్గ, పిట్టల శంకర్, నాగేల్లి కృష్ణ, గొలుసుల కనకయ్య, గుంజ మహేష్, వరికుప్పల మురళి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు, డ్రగ్స్ పైన అవగాహన సదస్సు




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బాల్య వివాహాలు డ్రగ్స్ పైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలేరు యందు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మరియు చైల్డ్ లైన్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేర్ సబ్ ఇన్స్పెక్టర్ రజనీకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాల్య వివాహాలకు, డ్రగ్స్‌కు, దూరంగా ఉంటూ చదువు పైన, తమ భవిష్యత్తు పైన దృష్టి పెట్టాలని సూచించినారు. ఈ కార్యక్రమానికి కళా శాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ సభ్యులు శ్రీ హరి బాబు, స్వప్న, నందిని, సురేష్ అదేవిధంగా కళాశాల సీనియర్ ఆధ్యాపకులు రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జూకంటి వెంకటేశ్వర్లు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో బ్రాహ్మణలపల్లికి కాలువ తీయించిన ఈరసరపు

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలానికి ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవ తీసుకొని నీటిని విడుదల చేశారు ఐలయ్య అడుగుజా డలలోనే ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ తన సొంత డబ్బులతో బ్రాహ్మణ పల్లికి రెండు కిలోమీటర్లకు జెసిబి సహాయంతో కాలువ తీయించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు పడని ప్రతిసారి చెరువు నిండకపోవడంతో వ్యవసాయ రంగానికి ఎంతో ఇబ్బంది పడుతున్నాం అని గ్రామస్తులు ఈరసరపు యాదగిరి గౌడ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే తన సొంత డబ్బులతో మా గ్రామంలోని చెరువు కు నీళ్లు అందియడం చాలా సంతోషమని యాదగిరి గౌడ్ కూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊట్ల బిక్షం,జోగు రమేష్,అశోక్, వీరస్వామి,శ్రీను, మల్లేష్, కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు

మునగాల, మేజర్‌న్యూస్ : రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించా లని, దీర్ఘకాలంగా ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. జిపి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లు ధర్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని దీనికి నిరసనగా నవంబర్ 5,6 తేదీలలో దీక్షను చేపడు తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగు ణంగా మెస్ చార్జీలను పెంచాలని పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు స్వరాజ్యం, నాగరాజు, శేఖర్ వీరబాబు, నాగార్జున, సత్యనారాయణ, రామకోటి పాల్గొన్నారు.



సూర్య



# సమాచార హక్కు సమితి రాములు నాయక్‌కు వినతి పత్రం అందచేత



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : సమాచార హక్కు సాధన సమితి నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ నీ కలిసి జిల్లాలో ఉన్నటువంటి అన్ని సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పోలీస్ శాఖ పిఐఓ, ఏపీఐఓ, అప్పీల్ అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో మా సంస్థను భాగస్వామ్యం అయ్యే విధంగా ఆదేశాలు జారీ చేయగలరని కోరుతూ వినతి పత్రమును అందజేసినారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర కన్వీనర్ గాదెపాక మధు కుమార్ మాట్లాడుతూ ప్రజల చేతిలో వజ్రాయుధంగా ఉన్నటువంటి సమాచార హక్కు చట్టాన్ని వినియోగించడంలో ప్రజలు వెనుకబడుతున్నారన్నారు. జిల్లా అధ్యక్షులు జీడిమడ్ల బాబు మాట్లాడుతూ ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వ్యవస్థలో జరుగుతున్న లోపాలను వెలికి తీయడం కోసం చట్టాన్ని సరిగా ఉపయోగిస్తే దేశంలో అవినీతి లేకుండా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు చింతపల్లి లింగమయ్య, ఉపాధ్యక్షులు ఇరుగంటి ఎల్లేష్,జిల్లా కార్యదర్శి బోయ లింగస్వామి, కమిటీ సభ్యులు బొజ్జ నవీన్, గండమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## పాలడుగు ప్రభావతి



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్టోబర్ 21 22 23 తేదీలలో జరిగే ఐద్వా 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ దొడ్డి కోమరయ్య భవన్‌లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళలపై జరిగే హత్యలు, హత్యాచారాలు నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రోజు రోజుకు మహిళలపై వృద్ధులపై చిన్నారులపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా సంఘం నిర్వహించిన కార్యక్రమాలు సమీక్షించుకుని భవిష్యత్తులో సంఘం నిర్వహించవలసిన ఉద్యమాలు పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభల్లో ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందా కారత్, వక్తలు ఐద్వా జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి పి.కె శ్రీమతి, ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె, ఇంకా మరికొంతమంది వక్తలు పాల్గొంటారని అన్నారు. ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ కుమారి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభ ప్రారంభ సందర్భంగా అక్టోబర్ 21న జరిగే బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఐద్వా వార్డు కమిటీలు వేయడం జరిగిందని అన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని కూడా ధర్నాలు, నిరసనలు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహాలక్ష్మి పథకం ఒకటి మాత్రమే అమలు జరిగిందని మిగతా వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు ఇంకా ఇవ్వటం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ మహాసభ అనంతరం క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు తుమ్మల పద్మ, కనుకుంట్ల ఉమారాణి, పుష్పలత, కవిత, దేవి, తులసి కరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లామిక్ ఉగ్రదాడులను అరికట్టాలి

## భజరంగ్ దళ్

## దేవాలయాల పై ఇస్లామిక్ ఉగ్రవాద దాడులను అరికట్టాలి



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల పై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని బజరంగ్ దళ్ నల్లగొండ జిల్లా కన్వీనర్ బజరంగ్ దళ్ నరసింహం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హిందు దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం వి హెచ్ పి, భజరంగ్ దళ్ నేతలు నిరసన కార్యక్రమాలు చెప్పటారు. ఈ మేరకు నల్లగొండ టౌన్ లోని రామగిరి రామాలయం నుండి బో యవాడ,సుభాష్ విగ్రహం, కోర్టు, గుండగోని మైసయ్య విగ్రహం మీదుగా గడియారం సెంటర్ వరకు ర్యాలీ గా వచ్చి గడియారం సెంటర్ దర్నా నిర్వహించారు.. మందిరాలపై దాడులకు దిగుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ నల్లగొండ జిల్లా కన్వీనర్ బజరంగ్ దళ్ నరసింహ మాట్లాడుతూ ఇస్లామిక్ తీవ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కనీసం స్పందించకపోవడం హిందూ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించడమేనని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కక్కుర్తి పడి హిందూ దేవాలయాలు ధ్వంసం అవుతున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. స్వయంగా ముఖ్యమంత్రి వద్దే హొంశాఖ కూడా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్న కూడా పట్టించుకోకపోవడం చేతకానితనం అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ మందిరానికి ఆనుకొని ఉన్న మసీదు టెర్రరిస్టులకు అడ్డంగా మారిందన్నారు. విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వచ్చి భాగ్యనగర్ లో అనేకమంది ఉగ్రవాదులు తిష్ట వేస్తున్న కూడా ఇక్కడి నిఘవ్యవస్థ పట్టించుకోకపోవడం అత్యంత దారుణం అన్నారు. మానసిక ఉల్లాసానికి సంబంధించిన శిక్షణ పేరుతో ఉగ్రవాదపు శిక్షణ కొనసాగిస్తున్న కూడా ఇప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత హేయమన్నారు. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న మునావర్ జామ అనే టెర్రరిస్టును పట్టుకోవడంలో పోలీస్ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. మునవర్ చామ శిక్షణ కేంద్రంలో ఇప్పటివరకు శిక్షణ పొందిన వందల మంది విద్యార్థుల జాడలేదని.. వారంతా ఉగ్రవాద శిక్షణ పొంది శాంతి భద్రతలను విఘాతం కలిగించే పనిలో నిమగ్నమై ఉన్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయలే లక్ష్యంగా హిందుత్వం పై దాడి జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలోని మసీదులలో తనిఖీలు నిర్వహించాలని, ఉగ్రవాదుల జాడ తెలుసుకొని కఠినంగా చర్యలు తీసుకోవాలని బజరంగ్ దళ్ నరసింహం డిమాండ్ చేశారు. తెలంగాణలో పలు దేవాలయాలు మాయమయ్యాయని, మిగిలిన దేవాలయాలను టార్గెట్ చేసుకొని రోజుకు రోజు యదేచ్చగా దాడాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దేవాలయాలకు రక్షణ కల్పించాలని, ఈ విషయంలో దేవాదాయ శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాదాయ ఆస్తులు, దేవుడి హుండీ పైనే కన్ను వేసిన దేవాదాయ శాఖ.. దేవుడి భద్రత, పవిత్రత విషయంలో చేతులెత్తేయడం దుర్మార్గమైన వ్యవహారమని ఖండించారు. దేవుడి ఆస్తులను కాజేసి దేవుడిని గాలికి వదిలేసే దేవాదాయ శాఖ తీరు అత్యంత హేయమని ఆక్షేపించారు. ఈ రాష్ట్రంలో ఇస్లామిక్ టెర్రరిస్టు భావజాలం గల వ్యక్తులను పసిగట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాదాపు 300 మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ప్రాంత కో కన్వీనర్ కన్నెబోయిన వెంకట్ గారు, విహెచ్పి జిల్లా సహ కార్యదర్శి జూకురి సంపత్ వర్మ .పట్టణ అద్యక్షులు రాయల కృష్ణయ్య, దర్మచార్య ప్రముఖ్ ఉంద్యాల ప్రకాష్ రెడ్డి ,జిల్లా కో కన్వీనర్ మాలోతు శ్రీనివాస్, నగర కో కన్వీనర్ లు ఆర్ సాత్విక్ ,డి హరికిశోర్,వి ప్రబాకర్, ఎస్.శివకుమార్, బలోపాసన కేంద్ర ప్రముఖ్ ఎస్ వెంకట్, కనగల్ కార్యదర్శి కోటగిరి సంతోష్, దిక్షిత్, మాతంగి అమర్, సంగపాక రాంబాబు, తరాల నరేష్, దుర్గ, దయాకర్, అవుల మదుగారు, రమేష్, స్వామి, గణేష్, చరణ్, శ్రీదర్, గడ్డం మహేష్, సాయి, మహిళమూర్తులు కన్వీనర్ రెడ్డి శ్రీదేవి రెడ్డి, స్రవంతి రెడ్డి, రావిరాల కాశమ్మ , నెవర్స్ నిరజ, కూతురు విజయ, తారా నాయక్, హైమవతి పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులు వేతనాలు పెంచాలి

## దేవేందర్ రెడ్డి




నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : పెరుగుతున్న దరలకు అనుగుణంగా మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలని మిషన్ భగీరథ కాంటాక్ట్ వర్కర్స్ యూని యన్ గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి కోరారు. శనివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ నల్గొండ ఎస్ఇ వెంకటేశ్వర్లుకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుకున్నాయని కానీ కార్మి కుల వేతనాలు మాత్రం పెరగడం లేదని అన్నారు. జీవోలు, హామీలు కాగితాలకే పరిమితం అయిపోయాయి తప్ప కార్మికుల కడుపు నింపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఆగస్టులో కార్మికుల వేతనాలు పెరుగుతాయని కాని అక్టోబర్ వచ్చిన నేటి కూడా నల్లగొండలో కాంట్రాక్టర్లు వేతనాలు పెంచకపోవడం విచారకరమని అన్నారు. తక్షణమే ఏజెన్సీలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి చర్చించాలని దేవేందర్ రెడ్డి ఎస్ఈని కోరారు. గత ఐదు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకపోతే వాళ్ళ కుటుంబాలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. రాఘవ కంపెనీ జివిపిఆర్ కంపెనీ మల్లారెడ్డి కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని లేనియెడల కార్మికులు ఆందోళన చేపట్ట వలసి వస్తుందని తెలిపారు. ఏజెన్సీలతో త్వరలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేపిస్తానని ఎస్ఈ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి జానీ,ఆగు సైదులు, పెరపాక రాజ్ కుమార్, పులిపాటి విజయ్ కుమార్, నూకల సుందర్ రెడ్డి, అంబేద్కర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంబింప చేస్తాం

## – పల్లగొర్ల మోదీరాందేవ్

భువనగిరి, మేజర్‌న్యూస్ ః విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే చెల్లించక పోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని విధాలుగా స్తంబింన చేస్తామని పల్లగొర్ల మోదీ రాందేవ్ అన్నారు.ఈనెల 22వ తేదిన జరపతలపెట్టిన “చలో కలెక్టరేట్”ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎస్సీ ఎస్టి,బిసి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫిజు బాకాయలు రూ॥ 7వేల కోట్ల ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు.బీసీ సంఘం జాతీయ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 22వ తేదిన కలెక్టరేట్,ఆర్‌డివో,ఎంఆర్ఓ కార్యలయాలను ముట్టడించాలని కోరుతు కరపత్రంను విడుదల చేసారు.ఈ సందర్బంగా మాటలాడుతు విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజు రియబంర్స్‌మెంట్ బాకయాలను ఇవ్వడానికి నిధులు ఉండవు గాని, మిషన్ భగిరధ పనులకు లక్షల కోట్లు చెల్లించడానికి నిధులు ఉంటాయని ప్రశ్నించారు. 2008తో విద్యార్థుల కోసం ఆర్.కృష్ణయ్య నిర్వదిక దీక్ష చేస్తే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఫీజు రియబంర్స్‌మెంట్ పథకంను తీసుకు వచ్చి వేల మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన, నేడు విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖను ఏర్పాటు చేయాలని, విదసమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమములో నాయకులు సురేష్, శక్తిమిషన్ వ్యవస్ధాపకులు కర్తాల శ్రీనివాస్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఉర్లుగొండ, విభలాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రంలను ప్రారంభించిన మోతె మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వాన్ని ఇచ్చే ముద్దు ధరను పొందాలని కోరారు. రైతుల పండించిన ధాన్యంకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో గ్రేడ్ 1 ధాన్యానికి రూ.2,320లు, సాధారణ ధాన్యానికి రూ.2,300 ప్రభుత్వం మద్దతు ధరను అందజేస్తుంది, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను



రైతులు సద్వినియోగం చేసుకో వాలని పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అదనంగా క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెంకన్న, రజిత,గణేష్,రైతులు బాణాల మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, పెద్దింటి మోహన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నాగమల్లు, రవి, కృష్ణ, సైదులు, మల్లయ్య, సోమయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** మండల పరిధిలోని నర్సింహులగూడెం, నేలమర్రి, కొక్కిరేణి గ్రామాల



లో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలను తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీని దయాల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొని వచ్చి ఐకెపి కేంద్రాలలో విక్రయించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 బోనస్‌ను పొందాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందా చంద్రయ్య, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, సోమేశ్వరరావు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

**చివ్వెంల :** రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని పిఏసిఎస్ చైర్మన్ మర్నేని



సుధీర్ రావు అన్నారు.శనివారం మండల పరిధిలోని చందుపట్ల (బి) తిరుమలగిరి వల్లభాపురం పిల్లలజగ్గు తండ, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లారు.రైతులు ధాన్యాన్ని దళారీలకు విక్రయించి మోసపోవద్దని అన్నారు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాన్ని తీసుకువచ్చి మద్దతు పొందాలని సూచించారు ఏ గ్రేడ్ లో ఉన్న ధాన్యం కి రూ,,2300 బి గ్రేడ్ 2020 రూపాయలు ప్రభుత్వ మద్దతు ధర ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ,శ్రీనివాసు, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఏ ఈవో వెంకట్ రెడ్డి,కృష్ణా రెడ్డి, అప్పిరెడ్డి గోవింద్, రెడ్డి నర్సిరెడ్డి, మధుకర్ రెడ్డి, డైరెక్టర్లు రైతులు అమాలిలు తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** రైతుల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సింగిల్



విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల ములోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో పాల్గొని మాట్లాడినారు. శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం మండలంలో వెలుగు పెల్లి, దేవుని గుట్ట తండా, వెంపటి, గొట్టిపర్తి, తుంగతుర్తి, సంఘం, తూర్పుగూడెం, కొత్తగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు మరియు బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయల మద్దతు ధరను రైతుకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపినారు. అదేవిధంగా సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనసును కల్పించడం జరిగిందన్నారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొందాలని కోరినారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు జాగ్రత్త వహిం చాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ దయానంద్, ఆర్ఐ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో శేషు కుమార్, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మాజీ ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల :** రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు




ధర పొందాలని డిపియం ఆంజనేయులు,గోవింద్ లు అన్నారు.శనివారం మండల పరిధిలోని వట్టి ఖమ్మం ఫహడ్,మున్య నాయక్ తండ,తిమ్మాపురం,కుడకడ,వాల్యా తండ, వల్లభాపురం,రోళ్ల బండ తండ ఉండ్రుగొండ గ్రామాల్లో సంఘ బంధం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని 17 శాతం మ్యాచరు ఉండేలా కొనుగోలు కేంద్రానికి తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని వచ్చి మద్దతు ధర పొందాలని వారు రైతులకు సూచించారు రైతుల ముందుగానే ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం తీసుకు వచ్చి ఓటిపి తీసుకున్న వచ్చిన తర్వాత ధాన్యం కాంటావేయడం జరుగుతుందని రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో,ఏపీయం సైదయ్య, సీసీఎస్ వెంకన్న, ఉపేందర్,ఏ ఈ ఓ,శైలజ,చర్మన్ కోటేశ్వరి, జానకమ్మ,బోర్డ్ మెంబర్స్,సంగబంధం అధ్యక్షురాలు గోగుల నాగలక్ష్మి, విబికే శిరిష,పిచ్చమ్మ, వెంకటమ్మా, ప్రియాంక, కమిటీ మెంబర్స్.రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో పిఏసిఎస్ చీదెల్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ లాలునాయక్ శుక్రవారం ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపిఎం అజయ్ నాయక్, ఆర్ఐ అజీజ్ ఉన్నీసా, కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతులు సైదులు, వెంకన్న, హామలీలు, తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం చేపట్టిని పనులను పూర్తి చేయడంలో నేటి ప్రభుత్వం విఫలం

## – ఆబోతుల కిరణ్ కుమార్



భువనగిరి మేజర్‌న్యూస్ః గత బీఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలంలో భువనగిరి పట్టణంలో ఎన్నో అబివృద్ది కార్యక్రమాలను చెపట్టినదని,కాని నేటి కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్న గత ప్రభుత్వంలో చెపట్టిన అబివృద్ధి పనులను పూర్తి చేయడంలో విఫలం చేందినదని భువనగిరి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్ అన్నారు.హైద్రాబాద్‌కు కూతవేట దూరంలో ఉన్న భువనగిరి మున్సిపాలిటి నేడు అబివృద్దిలో ఆమడ దూరంలో ఉన్నదని అన్నారు.గత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హయంలో ఎన్నికల ముందు భువనగిరి పట్టణంలో అనేక అబివృద్ది కార్యక్రమాలను ప్రారంబించినారని,ఎన్నికల కోడ్ రావడంతో జరిగిన ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం,నిలిచిన అబివృద్ధి పనులు పూర్తి చేయకుండ నేటి కాంగ్రేస్ ప్రభుత్వ మీనవేశాలను లెక్కిస్తుందని తెల్పారు.అర్బన్ కాలనీకి పోవాలంటే చుట్టు తిరిగి సుమారుగా 2 కిలో మీటర్లు ప్రయాణించాల్సిన అవసరం కలదని,కాని అందరికి ఉపయోగపడేవిదంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చొరువతో అండర్ రైల్వే చిన్న బ్రిడ్జి కింద నుండి పోవుటకు సరైన మార్గంను పనులను చెపట్టడడం జరిగినదని తెల్పారు.కాని నేటి ఎమ్మెల్యే కుంభం అట్టి పనులవైపు యూడకుండ ,భువనగిరిలో ఎలాంటి అబివృద్ధి పనులను చెపట్టడడంలేదూ అని అన్నారు.

### ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను

# అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డీ జితేందర్ రెడ్డి




మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డీ జితేందర్ రెడ్డి అన్నారు.మండలంలోని చలిమెడ గ్రామానికి చెందిన గాదేపాక సురేష్ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు.మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.54,000/- సీఎం సహాయ నిధి చెక్కును శనివారం మండల కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్మెడ గ్రామశాఖ అధ్యక్షులు కొంక చంద్రయ్య , కొంక శంకర్, కర్నాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పై పాల్గొన్న ఎమ్మెల్యే



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : అడవిదేవులపల్లి మండలంలోని రైతు వేదిక నందు అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి ప్రతీ రోజు మండలంలోని ఏదో ఒక గ్రామ పంచాయితీ కార్యాలయాలలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తాము అధికారులు లేకపోతే తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి అని అన్నారు. రైతుల సమస్యలు ఏది ఉన్నా తక్షణమే పరిష్కారం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు తమ సమస్యలకు, పంచాయతీ కార్యాలయంలోనో లేక మండల కార్యాలయంలో పరిష్కారం జరగాలి గానీ వారు క్యాంప్ కార్యాలయం వరకు, జిల్లా కేంద్రం వరకు వెళ్ళే విధంగా వారిని ఇబ్బంది పెట్టకూడదు అని హెచ్చరించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మండల పార్టీ ప్రసిడెంట్ బాలునాయక్ కలసి ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు. అలా వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమం ఈ కార్యక్రమం ప్రతీ వారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుంది అని అన్నారు. అడవిదేవులపల్లి మండలాలలో అత్యధికంగా రైతులు భూమి పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి అందరికీ న్యాయం చేయాలని భూమాత పైలెట్ ప్రాజెక్టు ద్వారా సాగులో ఉన్న ప్రతీ రైతుకు పట్టాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే అడవీదేవులపల్లి మండలంలో రైతులను రాజుని చేసేందుకు నిర్వహిస్తున్న దున్నపోతుల గండి ప్రాజెక్టును కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అనే విధంగా తమకి అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని అన్నారు.

# ప్రెస్‌క్లబ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రెస్‌క్లబ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం టియుడబ్ల్యూజెఐజెయు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రెస్‌క్లబ్ నల్గొండ కార్యాలయంలో క్లబ్ అడ్‌హాక్ కమిటీ ఆధ్వ ర్యంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని తమ సభ్యత్వలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్య క్షులు దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, అడ్‌హాక్ కమిటీసభ్యులు రాయికింది అంజయ్య, మాదురి యాదగిరి, చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, గుండాల యాదగిరి, మదనాచారి తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో సినియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో సినీయర్ సివిల్ జడ్జి కోర్టును జిల్లా పోర్టు పోలియో జడ్జి జవ్వాజి శ్రీదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ కూనూరు లక్ష్మణ్, జిల్లా ఇన్చార్జి జడ్జి,జి సంపూర్ణ ఆనంద్, సీనియర్ సివిల్ జడ్జి మాధవి లత, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్, ఎస్.చందన, మహతి వైష్ణవి, కవిత, డీసీపీ రాజేష్ చంద్ర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎంఏ మజీద్, సీనియర్ అడ్వకేట్స్ యాపాల కృష్ణారెడ్డి, కంపాటి యాదగిరి, పరంకుషం అశోక్ కుమార్, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, పంతుల శోభన్ బాబు, బార్ అసోసియేషన్ కార్యదర్శి కేమ రామదాసు, లింగయ్య సత్తయ్య, మామిడి వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్, బి అశోక్ కుమార్, నకిరెకంటి మొగులయ్య, బర్ల డేవిడ్, పాల్వంచ జగత్, యాదాసు యాద య్య, భువనగిరి బార్ ప్రెసిడెంట్ బబ్బూరి హరినాథ్, ఆలేరు బార్ ప్రెసిడెంట్ జూకంటి రవీందర్, కొండూరు బాలరాజు, సంగిశెట్టి బాలరాజు, శ్రీశైలం,దినేష్, స్వామి రమేష్, సూపరిండెంట్లు గంగాభవాని, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుకు ఇరువైపులా భారీగా పెరిగిన

# పిచ్చి మొక్కలు, చెట్ల కొమ్మలు తొలగింపు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవెల్లి గ్రామము నుండి తాళ్ల సింగారం గ్రామం వరకు, యడవల్లి నుండి నూతనకల్ మండల కేంద్రానికి గల రహదారుల వెంబడి ఉన్న, ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలు పెరగడంతో రహదారుల వెంట అనేక ప్రమాదాలు తరచూ జరుగుతుం డడంతో చలించిన యడవల్లి గ్రామానికి చెందిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు తన సొంత ఖర్చులతో పిచ్చి మొక్కలను, చెట్ల కొమ్మలను శనివారం తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు పెరిగి గుబు రుగా ఉండడంతో మూల మలుపుల వద్ద, రహదారుల వెంట వెళ్లే ప్రయాణికులకు ఇబ్బం దులు, ప్రమాదాలు కలుగుతున్నాయని అలాంటి ప్రమాదాలు జరగకుండా తన సొంత ఖర్చులతో రోడ్డు కిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, చెట్ల కొమ్మలను తొల గించడం జరిగిందని వారు తెలిపారు. ఏ ఒక్క ప్రయాణికునికి ఇబ్బంది జరగకూ డదనే సదుద్దేశంతో ఈ పని చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, వనం గణేష్, నెల్లుట్ల మల్లయ్య, సంద రాము, శ్యామ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# శాలిగౌరారంలో భారీ వర్షం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం ఈదురు గాలులు వీచి ఉరుముల, మెరుపుల తో గంట పాటు భారీ వర్షం పడింది. వర్షంతో పల్లపు ప్రాంతాలు జల మయ్యాయి. చేతికొచ్చిన వరి చేలు పలు గ్రామాల్లో నేల కొరిగాయి. ఐకేపీ, శాలిగౌరారం వ్యవసాయం మార్కెట్ లో పోసిన ధాన్యం రాశులు తడిసి పోయాయి.ఈ అకాల వర్షంతో ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతులను ఆందోళన ఆక్రందన చేసింది.

# కాటమయ్య రక్షణ కవచాలను పంపిణి చేసిన ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అన్ని వర్గాల అబి వృద్దిలో భాగంగా మండల పరిదిలోని అనాజిపురం గ్రామములోని జివిఎస్‌పి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమములో భాగంగా గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవ, ఆలను లబ్దిదారులకు అందజేసారు.ఈ సందర్బంగా మాటలాడుతు గీత కార్మికులకు కాంగ్రేస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని తెల్పారు.ముఖ్యమంగా గీత కార్మికులు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్లను ఎక్కుతు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని ,విటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు రక్షణ కవచాలను పంపిణిలో భాగంగా గీత కార్మికులకు రక్షణ కవచాలను అందజేయడం జరుగుతుందని తెల్పారు. వీరికి దశల వారిగా ట్రైనింగ్ ఇచ్చి అందరికి అందే విధంగా ప్రభుత్వం ముంకు సాగుతుందని తెల్పారు.

# ఆంజనేయస్వామికీ ప్రత్యేక పూజలు

### బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారంలోని ఆంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవ సందర్భంగా శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శాలిగౌరారం ప్రాజెక్టు సమీపంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం ఆవరణలో గత సంవత్సరం ప్రతిష్టించారు. విగ్రదాత దాత చాడ కిషన్ రెడ్డి వేద పండితులతో నిర్వహించిన యజ్ఞం, హెూమం, అభిషేకాలు ప్రత్యేక పూజల్లో కిషన్ రెడ్డి-ఇందిర దంపతులు, కుమారుడు చాడ చరిత్ రెడ్డి, కుంటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు శేషం రత్నమాచార్యులు, జగన్ మోహనాచార్యులు, రామచంద్రా చార్యులు, రఘునందన చార్యులు, మాజీ ఎంపీటీసీ వడ్లకొండ బిక్షం గౌడ్, నాయకులు కూరం వెంకన్న, వాడపల్లి జగన్ భక్తులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు అవగాహన

### ఎంఈఓ బోయిని లింగయ్య

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఇటీవల ఉపాధ్యాయ నియమకంలో భాగంగా మండలా నికి నూతనంగా ఉపాధ్యాయులుగా వచ్చినటువంటి ఉపాధ్యాయులకు శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి బోయిని లింగయ్య అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు పాఠశాలలో చేపట్టాల్సిన బాధ్యతలు, తరగతి గది బోధన, పాఠశాల నిర్వహణ ఇతర అంశాలపై వివరించడం జరిగింది. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.